దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు

ఎదులాపురం, డిసెంబర్ 30 : అభయ హస్తం దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని సాయినగర్, కేఆర్‌కేకాలనీ, మావల మండలంలోని బట్టిసావర్గాంలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు, గ్రామ సభలను కలెక్టర్ పరిశీలించారు. అభయ హస్తం దరఖాస్తులను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మూడు జిరాక్స్ కేంద్రాలలో దరఖాస్తు పత్రాలను విక్రయించినందుకు సీజ్ చేయడంతో పాటు అపరాధ రుసుము విధించామని తెలిపారు. అలాగే రేషన్ కార్డు కోసం ఎలాంటి ఫారాన్ని ప్రభుత్వం రూపొందించలేదని, సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అపోహలను ప్రజలు నమ్మవద్దన్నారు. దరఖాస్తు పత్రాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సునీతాకుమారి, రాజలింగం, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శైలజ, తహసీల్దార్ వేణుగోపాల్ ,అధికారులు పాల్గొన్నారు.

ఎదులాపురం: దరఖాస్తు కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

పింఛన్ సకాలంలో అందించాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 30 : ప్రతి నెల అర్హులైన పింఛన్‌దారులకు అందించే పింఛన్ సకాలంలో అందించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని న్యూ హౌజింగ్‌బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి ప్రజల సందేహాలను తీర్చారు. అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. దరఖాస్తు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పవన్ నాయక్, సోహెల్, కలీం పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), డిసెంబర్ 30 : తలమడుగు మండలం అర్లి(కే) గ్రామంలో జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, కోసాయి, ఉమ్రి గ్రామాల్లో తహసీల్దార్ రాజమోహన్ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో గణపతి, ఎంపీపీ కల్యాణం లక్ష్మీరాజేశ్వర్, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో దిలీప్, ఎంఈవో నారాయణ, మాజీ జడ్పీటీసీ బబన్న, సర్పంచ్ కిష్టన్న, ఎంపీటీసీలు రమేశ్ రెడ్డి, వెంకన్న యాదవ్, విలాస్ యాదవ్ పాల్గొన్నారు.

తాంసి, డిసెంబర్ 30 : హస్నాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో స్రవంతి పరిశీలించారు. బండల్ నాగపూర్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ మంజుల ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆకుల భూమయ్య, ఎంపీవో సుధీర్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకన్న, జ్యోతి– నర్సింగ్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 30: మత్తడిగూడ గ్రామంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, ఎంపీడీవో తిరుమల దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా మండలంలోని టక్కుగూడ, లింగోజితండా, సాలేవాడ(కే), శ్యాంనాయక్‌తండా, పులిమడుగు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. కార్యక్రమంలో మత్తడిగూడ సర్పంచ్ యశోదబాయి, మోతీరాం, సోనేరావ్, అధికారులు పాల్గొన్నారు.

నార్నూర్, డిసెంబర్ 30: నార్నూర్ మండలంలోని ఖంపూర్, మహగా వ్, ఖైరదట్వా, గుండాల, గాదిగూడ మండలంలోని లోకారి(బీ), సావిరి, డొంగర్‌గావ్, రాంపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, డీఎల్‌పీవో భిక్షపతిగౌడ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో సాయిప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీవో గంగాధర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30 : హర్కాపూర్ తండా, గిన్నేరా, హర్కాపూర్, సమక గ్రామాల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బోథ్, డిసెంబర్ 30: పార్డీ(బీ), సొంగ్వి, చింతగూడ, ఘన్‌పూర్, కంటెగాం, లంబాడీ తండా గ్రామాల్లో ప్రజల నుంచి ఎంపీడీవో వెల్మ సుశీల్‌రెడ్డి, తహసీల్దార్ సుభాష్‌చందర్, ఎంపీవో జీవన్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, డిసెంబర్ 30: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అధికారి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మాంగూర్ల, పార్డి(బీ) గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జైనథ్ మండల నోడల్ అధికారి సాంబశివరావ్, ఎంపీవో వెంకట్ రాజ్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భీంపూర్, డిసెంబర్ 30 : భీంపూర్ మండలంలోని బేల్సరిరాంపూర్‌లో 329, ఇందూర్‌పల్లి 69, మర్కాగుడలో 125, కరణ్‌వాడిలో 133 మొత్తం 656 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ హరీశ్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, ప్రత్యేకాధికారి గోపీకృష్ణ, వైద్య సిబ్బంది, ఎంపీవో వినోద్ , ఆర్‌ఐలు, సర్పంచ్‌లు దాదారావ్, అనిల్, చిన్ను , నైనత, మడావి లింబాజీ, నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ జైనథ్ : మాంగూర్లలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

బాధిత కుటుంబాలకు పరామర్శ

జైనథ్, డిసెంబర్ 30 : మాకోడ గ్రామానికి చెందిన మాదస్తు కిష్టన్న ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీమంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ తుమ్మల అరుంధతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఎస్ లింగారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి, సర్పంచ్ సురేఖ, వెంకన్న ఉన్నారు.

బజార్‌హత్నూర్/బోథ్, డిసెంబర్ 30 : బజార్‌హత్నూర్‌కు చెందిన ఎంపీటీసీ లక్కం తిరుమల మామ లక్కం పెద్ద మల్లేశ్, బీఆర్ ఎస్ కార్యకర్త ప్రకాశ్ తల్లి, సోనాల గ్రామానికి చెందిన నల్ల మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ ఎంపీ నగేశ్ పరామర్శించారు. వారి వెంట బోథ్ జడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ సదానందం, నాయకులు గణేశ్, రమణ, భూమయ్య, శేఖర్, విలాస్, శ్రీనివాస్, నందు ఉన్నారు.

ఇచ్చోడ, డిసెంబర్ 30 : ఆడెగామ గ్రామానికి చెందిన సామోజీ రాజేశ్వర్ చారి అన్న సామోజీ మురళీ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలా దేవి పరామర్శించారు. ఆమె వెంట బొడ్డు శ్రీనివాస్, సతీశ్, లక్ష్మణ్‌రావ్ ఉన్నారు.

బజార్‌హత్నూర్: పరామర్శిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ ఎంపీ నగేశ్

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఎదులాపురం, డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒంటి గంట తర్వాత ప్రజలెవరు రోడ్లపై సంచరించవద్దని, వేడుకల సమయంలో డీజే సౌండ్ బాక్స్‌లను అమర్చడానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీసు శాఖ ద్వారా తెలియజేసిన నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మద్యం తాగి వాహనాలు నడపవద్దని, అర్ధరాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడుతుందని తెలిపారు.

2న ఐఎస్ఎల్ జట్ల ఎంపిక పోటీలు

ఉట్నూర్, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని కుమ్రం భీం ప్రాంగణంలో జనవరి 2వ తేదీన ఉదయం 9.30 గంటలకు ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ఆశ్రమ పాఠశాలల గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతిగృహాల (పీఎంహెచ్) బాలబాలికల క్రీడా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17ఏళ్ల విభాగం పుట్‌బాల్ (బాలుర), హాకీ, బాక్సింగ్, రెజ్లింగ్, తెక్వాండో(బాలబాలికలు), 19 ఏళ్ల విభాగం వారికి ఖోఖో, పుట్‌బాల్, అథ్లెటిక్స్(బాలుర), బాక్సింగ్, రెజ్లింగ్‌కు బాలబాలికలను వేర్వేరుగా ఎంపిక పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా 19 ఏళ్ల విభాగంలో బాలబాలికలకు ఆర్చరి, కబడ్డీ, వాలీబాల్, చెస్ ఎంపిక పోటీలు అదే రోజున మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెర సాని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతాయని వివరించారు. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆసిఫాబాద్‌లో అదేరోజున 19 ఏళ్ల విభాగం అథ్లెటిక్స్, ఖోఖో బాలికలకు, బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్ బాలబాలికలకు క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఆశ్రమ విద్యార్థులు 17 ఏళ్ల విభాగంలో, పీఎంహెచ్ విద్యార్థులు 19 ఏళ్ల విభాగం పోటీల్లో పాల్గొనేందుకు అర్హుల ని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు బొనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో ఆయా ప్రాంతాల్లో జరిగే ఎంపిక పోటీలకు హాజరుకావాలని కోరారు.

సత్వర న్యాయం పొందేలా జాతీయ లోక్ అదాలత్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్‌ఆర్ వరప్రసాద్

ఎదులాపురం, డిసెంబర్ 30 : కక్షిదారులు కేసుల పరిష్కారం కోసం కోర్టు చుట్టూ తిరగకుండా సత్వర న్యాయం పొందేలా జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్‌ఆర్ వరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో డీఎల్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ముందుగా డీఎల్‌ఎస్‌ఏ సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, పీపీ, న్యాయవాదులు, పోలీస్, బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోగా వారికి రాజీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు కేసుల పరిష్కారం కోసం ఏండ్ల తరబడి కోర్టు చుట్టూ తిరగకుండా కోర్టుల్లోనే కేసులను తగ్గించాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో పెండింగ్ కేసులలో 47,261 పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రమీలాజైన్, ఎస్ మంజుల, దుర్గరాణి, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, డీఎస్పీ ఉమేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేశ్, పీపీలు రమణారెడ్డి, సంజయ్‌వైరాగ్రే, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

బోథ్, డిసెంబర్ 30 : బోథ్ కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి బీ హుస్సేన్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కారం చేశామని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాదులు రూపేందర్ సింగ్, ఆడెపు హరీశ్, విక్రమ్ సింగ్, కుమ్మరి విజయ్, జమీర్ పాల్గొన్నారు.

వలస లంబాడీల దరఖాస్తులు స్వీకరించవద్దు

బోథ్, డిసెంబర్ 30: ప్రజాపాలన గ్రామసభల్లో వలస లంబాడీల దరఖాస్తులు స్వీకరించవద్దని తుడుందెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశ్వర్‌రావు కోరారు. శనివారం తుడుందెబ్బ పిలుపు మేరకు బోథ్‌లో డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లోని లంబాడీల దరఖాస్తులను ఆదివాసీ చట్టాలకు లోబడి తీసుకోవాలన్నారు. వారి దరఖాస్తులు స్వీకరించడంతో ఆదివాసీలు నష్టపోతారన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామెల్లి భోజన్న, డివిజన్ ఉపాధ్యక్షుడు రాజన్న, పంద్రం శంకర్, తొడసం గోపాల్, శంకర్ పాల్గొన్నారు.

సీఆర్టీల వేతనాలు చెల్లించాలి

ఉట్నూర్, డిసెంబర్ 30: ఐటీడీఏలో పని చేస్తున్న సీఆర్టీల ఏడు నెలల వేతనాలు చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్ నాయక్ శనివారం ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో పీవో చాహత్ బాజ్‌పాయ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ సీఆర్టీల సంఘం నాయకులు దిలీప్, రాజేందర్ ఉన్నారు.

పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా పురుషోత్తం రెడ్డి

పురుషోత్తంరెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న అధికారులు

ఇచ్చోడ, డిసెంబర్ 30 : ఇచ్చోడ పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా బద్ధం పురుషోత్తం రెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ పదవి మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉండడంతో ఎన్నికల అధికారులు ఇచ్చోడ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించగా డైరెక్టర్లందరూ ఏకగ్రీవంగా బద్ధం పురుషోత్తం రెడ్డిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ నారాయణ రెడ్డి, డైరెక్టర్ రాజు, నారాయణ, విఠల్, రాజన్న, పరమేశ్వర్, సురేశ్, గోవింద్, లక్ష్మి, సీఈవో ఈశ్వర్ పాల్గొన్నారు.

కౌన్సిలర్ రఘుపతిని అరెస్టు చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 30 : ఇటీవల మావలలో దళిత యువకుడిపై హత్యాయత్నం చేసిన బీజేపీ కౌన్సిలర్ ఉష్కం రఘుపతిని వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టు అయ్యేంతవరకు పోరాటాన్ని విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఆదివారం అంబేద్కర్ భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు దళిత సంఘాల సమావేశం ఏర్పాటు చేసి పోరాటాంపై దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో అల్లూరి భూమన్న, శోభ, రాజన్న, ఒరగంటి నవీన్, ఈర్ల దయాకర్, నల్ల రాజేశ్వర్, నిమ్మల ప్రశాంత్, సత్యనారాయణ, దేవీదాస్, క్రాంతి, రమేశ్, శశికాంత్ పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30: కొబ్బయిగూడ గ్రామ సమీపంలోని చెరువులో ఈ నెల 26వ తేదీన రాత్రి అదృశ్యమైన గారుళే నాందేవ్ కోసం పోలీసులు ఐదు రోజుల నుంచి గాలింపు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం కొబ్బయిగూడ గ్రామ సమీపంలోని చెరువులో గారుళే నాందేవ్ మృతదేహం లభ్యమైందని ఎస్ఐ సునీల్ తెలిపారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం ఉట్నూర్ దవాఖానకు తరలించామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

గుడిహత్నూర్, డిసెంబర్ 30: మండల కేంద్రానికి చెందిన జేయ్‌బాయ్ వెంకటి (50) శనివారం సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మచ్చాపూర్ శివారులోని ఆయన సొంత చేనులో మద్యం మత్తులో చెట్టు కొమ్మకు ఉరేసుకున్నాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్‌ఖాన్ సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా చేసి పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30: మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకా బోడడి గ్రామంలోని మహాప్రజా బుద్ధ విహార్‌లో జనవరి 8వ తేదీన నిర్వహించే బుద్ధ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమమాత మహిళా మండల అధ్యక్షురాలు సింధే చాయారాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో మహిళలు వనమాల, కల్లుబాయి, మోహిని, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ మండలాధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించడానికి చర్యలు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30: హర్కాపూర్ ఆంధ్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడ(జీ)కి తాగునీటి పైపులైన్ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేశ్ అన్నారు. శనివారం మామిడిగూడ గ్రామాన్ని సంబందిత శాఖ అధికారులు, మండల నాయకులతో కలిసి సందర్శించారు. తాగునీటి పైపులైన్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు నిర్మాణం చేసిన తర్వాతనే తాగునీటి ట్యాంక్‌కు పైపులైన్ పనులు చేపడుతామని తెలిపారు. గ్రామంలోని కుటుంబాల వివరాలు తెలుసుకొని తాత్కాలికంగా వేసవిలో వారికి తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుడే కైలాస్, నాయకులు ఎండీ మసూద్, ఉత్తమ్ ముకాడే, భీంరావ్, అధికారులు పాల్గొన్నారు.

బాబా చూపిన సన్మార్గంలో నడవాలి

జైనథ్, డిసెంబర్ 30: సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యసనాలను వీడి సద్గురు బాజీరావ్ బాబా చూపిన సన్మార్గంలో నడవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. శనివారం కంట గ్రామంలో వారం రోజులుగా జరుగుతున్న బాజీరావ్ బాబా సప్తాహం ముగింపు వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హస్తక్ సుభాష్, మండలా ధ్యక్షుడు రాందాస్, సర్పంచ్ బాలాజీ, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 30 : ఎన్ఎంసీ రినివల్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎంఈ (వైద్య విద్య సంచాకురాలు) డాక్టర్ త్రివేణి సూచించారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల డైరెక్టర్లతో కలిసితో హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 2024 ఫిబ్రవరిలో ఎన్ఎంసీ బృందం సభ్యులు రిమ్స్‌ను పరిశీలించడానికి రానున్నారని తెలిపారు. అన్ని విభాగాల్లో ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్ఎంసీ బృందానికి వివరిస్తామన్నారు.

అదనపు డీఎంహెచ్‌వోకు సన్మానం

ఎదులాపురం, డిసెంబర్ 30 : అదనపు జిల్లా వైద్యాధికారి, ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారి డాక్టర్ గజానన్‌ను తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం (బీఆర్‌ఎస్‌కేవీహెచ్–1) నాయకులు కలిశారు. శనివారం బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో డాక్టర్ గజానన్‌ను డీఎంహెచ్‌వో ఛాంబర్‌లో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్‌తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి అల్లాడి రఘురామారావ్, కోశాధికారి మహేందర్, ముఖ్యసలహాదారుడు బ్రహ్మానందరెడ్డి, సలహాదారుడు సిడాం వామన్‌రావ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రమణాచారి, సహా అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకుడు రామన్న, సంతోష్, ఆనంద్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయానికి ఇంద్రవెల్లికి చెందిన గేడం శంకర్ గ్రంథాలయ అధికారి కాంబ్లే వెంకటికి పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయ సిబ్బంది దళితానంద్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాయల్ శంకర్, రాష్ట్రపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు జనవరి 11వ తేదీ నుంచి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని 49వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తారని పేర్కొన్నారు.

వైభవంగా మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని మోచిగల్లీ కాలనీలోని శ్రీ మైసమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరై బోనం ఎత్తుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

ఇంద్రవెల్లి, డిసెంబర్30 : ముత్నూర్, దేవాపూర్, శంకర్‌గూడ, ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీల్లో శనివారం ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచ్ కోరెంగా గాంధారి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో సామాజిక తనిఖీ బృందాలు పనులపై చేసిన సర్వే నివేదికలను కూలీలకు వివరించారు. ఉపాధి పనుల్లో అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గోపాల్‌సింగ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, ఎంపీటీసీ ఆశాబాయి, ఈవో సంజీవరావ్, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టీఏ జాదవ్ విఠల్, నాయకులు పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్సుల సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, డిసెంబర్ 30: జిల్లాలోని వివిధ పీహెచ్‌సీలో బేసిక్‌పై పని చేస్తున్న స్టాఫ్ నర్సుల వేటేజీ సమస్య పరిష్కరించాలని అభ్యర్థులు అంజలి, నవ్‌నీత డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు ఏడు సంవత్సరాలుగా వేటేజీ ఇవ్వకపోవడం వల్ల చాలా అన్యాయానికి గురయ్యామన్నారు. వేటేజీ కోసం చాలా సార్లు అధికారులను కలిసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో గిరిజన, ఉమేశ్వరి, మహేశ్వరి పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

ఇంద్రవెల్లి, డిసెంబర్ 30: మండలంలోని సమక ఎక్స్‌రోడ్డు మిట్టల్ జిన్నింగ్ మిల్లు, గలియబాయితండా సమీపంలోని విజయలక్ష్మి, ఏమాయికుంటు గ్రామ సమీపంలోని ఐఎఫ్‌సీఎల్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోళ్లను జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు నిలిపివేసినట్లు ఏఎంసీ కార్యదర్శి రాజేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిలువ ఉంచేందుకు స్థలం సరిపోకపోవడంతో పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి 6 నుంచి పత్తి కొనుగోలు నిర్వహిస్తామని తెలిపారు.

బోథ్, డిసెంబర్ 30: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోళ్లను మూడు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి దేవన్న తెలిపారు. బోథ్, పొచ్చెర, సొనాల, నేరడిగొండలోని కేంద్రాల్లో పత్తి నిల్వలు అధికంగా ఉన్నందున ఆది, సోమ, మంగళవారాల్లో కొనుగోళ్లు ఉండవని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీన కొనుగోళ్లు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

లక్ష్మీపూర్‌కు చేరుకున్న అయోధ్య అక్షింతలు

జైనథ్, డిసెంబర్ 30: అయోధ్య రామయ్య అక్షింతలు శనివారం లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకున్నాయి. గ్రామ పెద్దలు అక్షింతలు, పత్రికలను ఊరేగించారు. అనంతరం హనుమాన్ ఆలయంలో పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి లక్ష్మీరాములు, ఉపసర్పంచ్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గుడిహత్నూర్, డిసెంబర్ 30: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దయానంద్ ఆయన భార్య సుజాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వారి వైద్య ఖర్చులకు శనివారం మాజీ సర్పంచ్ పవార్ రవి నాయక్ వారి ఇంటికి వెళ్లి రూ.10వేలు అందజేశారు. ఆయన వెంట మాధవ్ కెంద్రె, సంజీవ్, ఎండీ గౌస్, ససానే సిద్ధార్థ్ ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

తాంసి(తలమడుగు), డిసెంబర్ 30 : రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని డీఈవో ప్రణీత పేర్కొన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంఈవో నారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

మా అనుభవాలు-2023 పుస్తకం విడుదల

బోథ్, డిసెంబర్ 30 : కన్గుట్ట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చిలుక సతీశ్ రూపొందించిన మా అనుభవాలు–2023 పుస్తకాన్ని శనివారం మండల నోడల్ అధికారి ఇదాపు పోశెట్టి విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ గౌడ్, సునీల్, సీతారాం, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603. NT-2580-AII

పాస్‌పోర్ట్ పోయినది
నేను కామాజీ నరేష్ తండ్రి రాజేశ్వర్ నివాసం: ఇ.నెం. 1-13 గ్రా॥ దిలావర్‌పూర్, మం: ఖానాపూర్, జి: నిర్మల్, తెలంగాణ. నా యొక్క పాస్‌పోర్ట్ నెం. R2046027 గలది. తేది: 01.10.2023 దిలావర్‌పూర్ గ్రామం నుండి ఖానాపూర్‌కు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. ఎవరికైన దొరికినచో సంప్రదించండి.
సెల్ : 9963463457

CHANGE OF NAME
★I, ANGOLLA SAYA REDDY, S/o. RAJA REDDY, R/o. H.No.3-46, Kamol, Bhainsa, Nirmal changed my surname/Name as VANGA SAYA REDDY NTZ-318867

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

IN THE COURT OF THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A. No. 358 of 2021
BETWEEN:
Bayer Bio Science Pvt. Ltd. and two others, ...Petitioners/Appellants
AND
Raghavender Reddy & Ors, ...Respondents/Respondents
1. Raghavender Reddy, S/o. Ram Kishan Reddy, Age: 47 Years, Occ: Agriculture, R/o. Deepaiguda Village, Mandal: Jainath, District. Adilabad.
Please take notice that the above-named Petitioners/ Appellants had filed the above First Appeal vide F.A No. 358 of 2021 against Respondent Nos. 1 to 3 and has also filed the above F.A I. A No. 663 of 2021 under Sec-151 against you and the Hon'ble Court has adjourned the above said matter to 03-01-2024 for appearance of Respondent No. 1. Please be present before the above-named court on 03-01-2024 at 10:30AM either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.
(BY ORDER OF HON'BLE COURT)
Sd/- B. ARUNA, Advocate
Address for service:
3-6-369/A/18, SVSKL Mansions, Street No.1, Himayathnagar, Hyderabad-500029.

IN THE COURT OF THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A. No. 403 of 2021
BETWEEN:
Bayer Bio Science Pvt. Ltd. and two others, ...Petitioners/Appellants
AND
Yelma Ram Reddy & Ors. ...Respondents/Respondents
Yelam Raja Shekar Reddy, S/o.Ram Reddy, Age: 43 Years, Occ: Agriculture, R/o. Karanji Village, Mandal Jainath, District: Adilabad.
Please take notice that the above-named Petitioners/Appellants had filed the above First Appeal vide F.A No. 403 of 2021 against Respondent Nos. 1 to 4 and has also filed the above F.A I. A No. 708 of 2021 under Sec-151 against you and the Hon'ble Court has adjourned the above said matter to 03-01-2024 for appearance of Respondent No.2. Please be present before the above-named court on 03-01-2024 at 10:30AM either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.
(BY ORDER OF HON'BLE COURT)
Sd/- B. ARUNA, Advocate
Address for service:
3-6-369/A/18, SVSKL Mansions, Street No. 1, Himayathnagar, Hyderabad-500029.

IN THE COURT OF THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A. No. 69 of 2022
BETWEEN:
Bayer Bio Science Pvt. Ltd. and two others ...Petitioners/Appellants
AND
Katta Raghava Reddy & Ors. ...Respondents/Respondents
1. Katta Raghava Reddy, S/o. Ram Reddy, Age: 52 Years, Occ: Agriculture, R/ o. Jamidi, Village, Mandal Tamsi, District. Adilabad.
Please take notice that the above-named Petitioners/ Appellants had filed the above First Appeal vide F.A.No. 69 of 2022 against Respondent Nos. 1 to 3 and has also filed the above F.A I.A No. 147 of 2022 under Sec-151 against you and the Hon'ble Court has adjourned the above said matter to 03-01-2024 for appearance of Respondent No.1. Please be present before the above-named court on 03-01-2024 at 10:30AM either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.
(BY ORDER OF HON'BLE COURT)
Sd/- B. ARUNA, Advocate
Address for service:
3-6-369/A/18, SVSKL Mansions, Street No.1, Himayathnagar, Hyderabad-500029.